# కట్క వేస్తే వచ్చే కరెంట్ కావాలా.. కర్ణాటక చీకట్లు కావాలా?


ఆత్మకూరు(ఎం)లో ప్రచారంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

## కాంగ్రెస్ పాలనలో ఎడారిగా మారిన ఆలేరు

- ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి గొంగిడి సునీత కృషి
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- ఆత్మకూరు(ఎం) మండలంలో ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు(ఎం), నవంబర్ 23 : బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగడి సునీతను మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు(ఎం), పల్లెర్ల, నర్సపురం, దుప్పల్లి, రాఘవాపురం, కూరెళ్ల, తుక్కాపురం, కప్రాయపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండలానికి అధిక నిధులు మంజూరి చేసి అభివృద్ధి చేశామన్నారు. 60ఏండ్ల కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గం ఏడారిగా మారిందని, పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలోని సస్యశ్యామలంగా మారిందన్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలో అధికశాతం వ్యవసాయరంగంపై ఆధారపడి ఉండడంతో రైతుల సంక్షేమం కోసం పారుపల్లి, టీ.రేపాక, కామునిగూడెం, మోదుగుబావిగూడెంలో బిక్కేరువాగులపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని, ఆయనను గెలిపించాలని రాజకీయ బ్రోకర్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సంతోషించే విధంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో తయారు చేశారన్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలో సునీతామహేందర్‌రెడ్డికి 6వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, జడ్పీ వైస్‌చైర్మన్ బీచ్చునాయక్, కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్లు కోరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, మాజీ జడ్పీటీసీ పూర్ణచందర్‌రాజు, ఎంపీటీసీ యాస కవిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, సర్పంచులు నర్సింహారెడ్డి, ఉప్పలయ్య, కమలమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు కోరె వెంకన్న, నాయకులు నర్సయ్య, భానుప్రకాశ్, ప్రవీణ్‌రెడ్డి, ప్రభాకర్, హేమలత, అరుణ, పద్మ, ఆండాలు పాల్గొన్నారు.


ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

- కాంగ్రెస్ మాటలు నమ్మితే ఆగమైతం
- మానవీయ పాలనకు నిదర్శనం కేసీఆర్ సర్కార్
- మరింత అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించండి
- రాజాపేట మండలంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రచారం


దూదివెంకటాపురంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

రాజాపేట, నవంబర్ 23 : అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని కాల్వపల్లి, బసంతాపురం, నెమిల, పారుపల్లి, బూర్గుపల్లి, బొందుగుల, దూదివెంకటాపురం, లక్ష్మక్కపల్లి, సోమారం, పారుపల్లి, బూర్గుపల్లి, కుర్రారం, జాల, కొత్తజాల, సింగారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమిదేండ్లలో చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను వివరించారు. రూ.5వేల కోట్లతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పారు. కాంగ్రెస్ అంటే మోసం, నయవంచనకు పెట్టింది పేరని, అలాంటి పార్టీకి ఓటేసి కష్టాలను కొనితెచ్చుకోవదన్నారు. తెలంగాణ వస్తే కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలని విమర్శలు చేసిన నాయకులకు నేడు కరెంట్ తీగలు పట్టుకునే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం తాగు జలాలు అందించిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కట్క వేస్తే వచ్చే కరెంట్ కావాలా.. కర్ణాటక చీకట్లు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. నాటి పాలకులు దండుగ అన్న వ్యవసాయం నేడు రాష్ట్రంలో పండుగలా మారిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రైతులు సంతోషంగా జీవిస్తున్నారని చెప్పారు. రైతులు అప్పుల కోసం చేయి చాపొద్దని సీఎం కేసీఆర్ రైతు బంధు తీసుకొచ్చి అండగా నిలిచాడరన్నారు. కారు రావాలే, సీఎం కేసీఆర్ సారు రావాలే అప్పుడే రాష్టంలో మానవనీయ పాలన కొనసాగుతుందన్నారు. ఆలేరులో ముచ్చటగా మూడవసారి అఖండ మేజార్టీతో గులాబీ పార్టీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో డప్పు చప్పులతో గ్రామాలు గులాబీమయంగా మారాయి. మహిళలు మంగళహారతులతో గొంగిడి సునీతకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, పల్లెపాటి సత్యనారాయణ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతీప్రవీణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, మహిళాధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఎంపీపీ గోపగాని బాలమణీయాదగిరిగౌడ్, జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, సీసీ బ్యాంక్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ జెల్ల భిక్షపతిగౌడ్, మదర్ డెయిరీ డైరెక్టర్లు గొల్లపల్లి రాంరెడ్డి, చింతలపూరి వెంకట్‌రాంరెడ్డి, సర్పంచులు గుంటి మధుసూదన్‌రెడ్డి, ఠాకూర్ ధర్మేందర్‌సింగ్, వస్పరి ధనలక్ష్మీవిష్ణు, మెండు వెంకట్‌రెడ్డి, ఎడ్ల స్వరూపారాంచంద్రారెడ్డి, కర్ల కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాపోలు కవితాతిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, పాండవుల భానుప్రకాశ్‌గౌడ్, మెండు సత్తిరెడ్డి, సట్టు తిరుమలేశ్, గిరిరాజు వెంకటయ్య, మర్ల నాగరాజు, ఎర్రగోకుల జశ్వంత్, శివరాములు, ఉప్పలయ్యగౌడ్, సంగి ఉపేందర్, యాకుబ్, శ్రీనాథ్, ఎర్రగోకుల రాజు, గంధమల్ల సురేశ్, మహిపాల్ పాల్గొన్నారు.


దూదివెంకటాపురంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

## బీఆర్ఎస్‌కే మాదిగ ఉప కులాల మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్

రాజాపేట, నవంబర్ 23 : మాదిగలంతా బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఉంటుందని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకటేశ్ అన్నారు. గురువారం మండలంలోని బొందుగులలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌తోనే మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందుతాయని, ఆలేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యాదపాక మల్లేశ్ మండలాధ్యక్షుడు గొల్లూరి ప్రభాకర్, పరుశురాములు, గ్యాదపాక నరేశ్, మిసాల ఉప్పలయ్య, ముక్క రవి, కుమార్, జాన్ ప్రసాద్, సురేశ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్

## బీసీ ద్రోహి బీర్ల అయిలయ్య

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్‌గౌడ్

యాదగిరిగుట్ట, నవంబర్ 23 : కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య బీసీ కులాల ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతాడని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ అన్నారు. గురువారం యాదగిరిగుట్టలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులాల అభివృద్ధి ప్రధాత, ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి దంపతులతో పాటు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌పై చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఓట్లను దండుకునేందుకు బీర్ల అయిలయ్య కుట్రలు చేస్తున్నాడని, కులాల చిచ్చు రేపేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలతో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించామని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీర్ల అయిలయ్యకు బీసీలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో తుర్కపల్లి ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, రైతు బంధు సమితి డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాబా, నాయకులు దేవేందర్, సత్యనారాయణ, యాకుబ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638